**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 30-08-2017.**

**<u>వినాయక చవితి వేడుకల సందర్భంగా గొడవలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు</u>**

వినాయక చవితి ఉత్సవ వేడుకలను పురస్కరించుకుని విగ్రహ ఊరేగింపు మరియు విగ్రహ నిమజ్జనాలందు ప్రజలకు మరియు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా అలాగే అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.

అలాగే వినాయక చవితి ఉత్సవాలు, ఊరేగింపు మరియు నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు మరియు ప్రమాదాలు, గొడవలు జరుగకుండా పోలీసు శాఖ తెలియజేసిన ముందస్తు నియమ నిబంధనలను ఉత్సవ నిర్వాహకులు విధిగా పాటించాలని లేని పక్షంలో పోలీస్ శాఖ తీసుకునే కఠిన చర్యలకు ఉత్సవ నిర్వహకులు బాధ్యులు అవుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

వినాయక నిమజ్జన ఊరేగింపుకు సంబంధించి కార్మికపురం మరియు సంజీవయ్య కాలనీ వినాయక కమిటీ సభ్యులు ఒకరి మీద మరొకరు దాడికి పాల్పడిన ఘటనలో ఇరువర్గాలపై కేసు నమోదుచేసి, వారినందరిని గుర్తించి వారిని అరెస్ట్ చేయడం జరిగింది. మరియు ఆ కాలనీ వాసులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇటువంటి ఘటనలు ఎక్కడ పునరావృతంకారదని ఆ విదంగా పునరావృతంఅయిన పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా ఉత్సవం పేరుతో మద్యం సేవించి గొడవలకు పాల్పడటం, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడం, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, ఎదుటి వ్యక్తులపై గులాల్‌లు/రంగులు చల్లటం, అధిక శబ్దం కలుగజేసే లౌడ్‌స్పీకర్లను ఉపయోగించడం, అసభ్యకర నృత్యాలు చేయడం మరియు బలవంతపు చందాల వసూళ్ళకు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

-- xx --